www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

యాదాద్రి భువనగిరి | గురువారం 24, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 281 | పేజీలు: 08 | వెల: 5/





## బిజెపి తల్లిలాంటి పార్టీ

- అలాంటి పార్టీకి ఎవరూ కూడా ద్రోహం చేయరాదు
- మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ శాసనసభ నియోజకవర్గం నుంచి బీజేపీలో చేరికలు
- పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్, జులై 23 (వార్త వేదిక సూర్య): రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి పాటుపడాలి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోంది. యూపీఏ హయాంలో యూరియా కోసం రైతులు బారులు తీరిన క్యూలైన్లలో గొడవలు జరిగి, లాఠీచార్జీలు జరిగిన అనేక ఘటనలు చూశాం. దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కొరత లేకుండా, ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతోంది. అయినా ఇటీవల బిజెపిని బద్నాం చేయడానికి కొన్ని శక్తులు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నాయి.

రబీ సీజన్ కోసం తెలంగాణకు అవసరమైన మిగతా 2లో..

## బీజేపీ అమిత్ షాను పార్టీ నుంచి
# సస్పెండ్ చేస్తుందా?

- 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలకు కృతనిశ్చయంతో ఉన్నాం
- కుల సర్వేలో వివరాలు శాసనసభలో వెల్లడించాం
- ముస్లిం రిజర్వేషన్ల సాకుతో బీసీ రిజర్వేషన్లకు బీజేపీ మోకాలడ్డు
- బీజేపీ నేతలకు దమ్ముంటే ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించాలి
- దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ కుల గణన
- ఓబీసీ రిజర్వేషన్లకు 2029 లోక్‌సభ ఎన్నికలు లిట్మస్ టెస్ట్
- ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేసే విషయంపై ఆలోచిస్తున్నాం
- కుల గణనపై కాంగ్రెస్ ఎంపీలకు నేడు ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

ఢిల్లీ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు సైతం 90 రోజుల్లో (సెప్టెంబరు నెలాఖరులోగా) స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో (జులై నెలాఖరులోగా) రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించిందన్నారు.

ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదించిన రెండు బిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ రెండు బిల్లుల ఆమోదానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేలను గురువారం ఉదయం కలిసి తెలంగాణ ప్రభత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, మిగతా 2లో..

## మొక్కలు నాటకపోతే
## జైలుకు పంపిస్తాం..

- పర్యావరణాన్ని పునరుద్ధరించాల్సిందే
- కంచెగచ్చిబౌలి చెట్ల నరికివేత కేసులో అధికారులకు 'సుప్రీం' హెచ్చరిక
- అఫిడవిట్ దాఖలు చేసిన తెలంగాణ సర్కారు

న్యూఢిల్లీ: కంచగచ్చిబౌలిలో నరికిన చెట్ల స్థానంలో మొక్కలు నాటి పర్యా వరణాన్ని పునరుద్ధరించాలని.. లేదంటే అధికారులను జైలుకు పంపిస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. మిగతా 2లో..



## కుటుంబసభ్యుల ఫోన్లు వినేకన్నా ఆత్మహత్య నయం

- నా ఫోన్ టాపింగ్ కాలేదని అనుకుంటున్నా
- నా ఫోన్ టాపింగ్ అయి ఉంటే నన్ను పిలిచేవారు కదా?
- ఫోన్ టాపింగ్ ఇల్లీగల్ కాదు
- కానీ లీగల్‌గా పర్మిషన్ తీసుకుని చేయాల్సి ఉంటుంది
- ఇద్దరు ముఖ్యమంత్రులం కలిసే కమిటీ వేయాలని నిర్ణయం తీసుకున్నాం.
- మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్ చాట్



ఢిల్లీ: సెంట్రల్ యూనివర్సిటీ భూములను తాకట్టు పెట్టలేదు. కవిత పంచాయతీ ఆస్తులు అధికారానికి సంబంధించింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌ను సుప్రీంకోర్టు అడ్వైజ్ మాత్రమే చేయొచ్చు. ఆర్డర్ ఇవ్వలేరు. ఫోన్ టాపింగ్ ద్వారా ఫ్యామిలీ మెంబర్స్ ఫోన్ కూడా విన్నారని మిగతా 2లో..

## దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇవ్వాలి

- అవకాశం ఉంటే దత్తాత్రేయకు మద్దతు ఇచ్చే విషయంలో ప్రయత్నం చేస్తా
- తెలుగు వ్యక్తి వెంకయ్య నాయుడును రాష్ట్రపతి కాకుండా ఇంటికి పంపించారు
- దత్తాత్రేయను గవర్నర్‌గా పంపి ఆ పదవిని కిషన్ రెడ్డికి ఇచ్చారు
- సంజయ్‌ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి ఇచ్చారు
- బీజేపీ బీసీలకు అన్యాయం
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామాకు కారణాలేమిటో తనకు తెలియదని, కానీ ఆ రాజీనామా దురదృష్టకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప రాష్ట్రపతి పదవిని ఈదఫా తెలంగాణకు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఉప రాష్ట్రపతిగా ఉన్న తెలుగు వ్యక్తి మిగతా 2లో..



## ఆర్టీసీ నష్టాల నుండి
# లాభాల్లోకి వస్తుంది

- గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి
- ఇప్పుడు వారి డబ్బులు చెల్లిస్తున్నాం
- తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా ఎంజిబీఎస్‌లో మహా లక్ష్మి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, జులై 23 (వార్త వేదిక సూర్య): 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన డిసెంబర్ 9,2023 ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహా లక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నాం. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్, మిగతా 2లో..

## పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ

- 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్
- ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2400 కొత్త బస్సుల కొనుగోలు
- తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా ఎంజిబీఎస్‌లో మహా లక్ష్మి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2లో..

## ఐదు గ్రామాలకు త్వరలో
# నక్షా మ్యాప్‌లు ఖరారు


- ఆ గ్రామాల్లో సర్వేమ్యాప్, భూధార్ అమలుకు యోచన
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, జులై 23 (వార్త వేదిక సూర్య): దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయ వంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి వెల్లడించారు.బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాల యంలోని తన కార్యా లయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి మిగతా 2లో..

## మహిళలను కోటీశ్వరులను చేయడమే
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల మహిళలకు 64.81 కోట్లు చెక్కులు పంపిణి
- మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల మంది మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రూ 6680 కోట్ల లబ్ది
- రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేశాం
- రాష్ట్రంలోని మొదటిసారిగా 50 మంది మహిళలకు క్యాబ్ డ్రైవర్ల శిక్షణ కార్యక్రమం.



- విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- అందోల్‌లో ఘనంగా మహిళా శక్తి సంబరాలు

సంగారెడ్డి జిల్లా, జులై 23 (వార్త వేదిక సూర్య): స్వయం సహాయక సంఘం మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం పుల్కల్ మండలం మిగతా 2లో..






## వేంకటేశ్వర నగర్‌లో జలమండలి అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జూలై 23(వార్త వేదిక సూర్య):** బుధవారం వేంకటేశ్వరనగర్‌లోని కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు.నూతన సీసీ రోడ్ నిర్మాణం పనులు జరుగుతున్న సందర్భంలో 7 ఇండ్లకు నల్ల కనెక్షన్ లేనందున కార్పొరేటర్ దృష్టికి స్థానికులు తీసుకురాగా స్పందించిన ఆమె జలమండలి జనరల్ మేనేజర్ వినోద్ గారితో పర్యటించారు నల్ల కనెక్షన్ కు భూమిలో బండ ఉండడం వల్ల కనెక్షన్ తీసుకోవడం కష్టంగా ఉంటుందని తెలిపారు, ఒకవేళ నల్ల కనెక్షన్ తీసుకున్న ప్రేజర్ రాదు అని స్థానికులకు తెలిపారు త్వరగా రోడ్డు పనులు పూర్తి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ వినోద్ కుమార్,మేనేజర్ నవ్య నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సభ్యులు ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాల సందర్శన

**కోరుట్ల, జూలై 23(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు మహిళా సంఘాల సభ్యుల ను కోరుట్ల మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయో మైనింగ్ విధానం గురించి వివరిస్తూ, ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి పొడి హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వకుంటే జరిగే అనర్థాలను వివరించారు. డి.ఆర్.సి.సి (డ్రై రీసోర్స్ కలెక్షన్స్ సెంటర్) నీ



సందర్శించిన సందర్భంగా మహిళా సంఘాల సభ్యుల కు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలియజేస్తూ తడి చెత్త నుండి ఎరువుల తయారీ గురించి పొడి చెత్తను డి.ఆర్.సి.సి లో ఏ విధంగా వేరు చేస్తారు. పొడి చెత్తను రీసైక్లింగ్ కు ఏ విధంగా పంపిస్తారు అనే విషయం పైన మున్సిపల్ కమిషనర్ రవీందర్ అవగాహన కల్పించారు,
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రవీణ్ , అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ, అకౌంటెంట్ ఆఫీసర్ శివ, ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి ,సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,టీ.ఎం.సి శ్రీరామ్, సి.ఓ లు సంధ్య, గంగరాణి మెప్మా సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్**

**కోరుట్ల, జూలై 23(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్ రవీందర్



స్వయంగా మొక్కలు నాటడం జరిగింది, మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని మనిషికి ఒక మొక్క అనే నినాదంతో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు, కార్యక్రమం ను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వన మహోత్సవంలో ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే కోరుట్ల ఆకుపచ్చ కోరుట్ల మారుతుందని అన్నారు.మనం చెట్టును కాపాడితే, చెట్టు మనల్ని కాపాడుతుంది అలాగే చెట్టు నాటి వాటి సంరక్షణ చూడవలసింది మన బాధ్యతనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ ,అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్, ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా సిబ్బంది టి.ఎం.సి శ్రీరాం,సి.ఓ లు సంధ్యా , గంగారాణి,మహిళా సంఘాల సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సమస్యలు ఏవైనా నా దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తా..

**బిఆర్ఎస్ పార్టీ 22వ వార్డు ఇన్ ఛార్జ్ అర్బాజ్**



**కోరుట్ల, జూలై 23(వార్త వేదిక సూర్య):** తన సొంత ఖర్చులతో 22వ వార్డు బిలాల్ పురలో పాడైపోయిన మంచినీటి ట్యాంకు యొక్క నల్లాలను తొలగించి కొత్త నల్లాలను ఏర్పాటు చేయించిన బిఆర్ఎస్ పార్టీ 22వ వార్డు ఇంచార్జ్ అర్బాజ్. వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తనవంతు బాధ్యతతో సమస్యల సాధనకు సత్వరమే పరిష్కరిస్తానని 22వ వార్డు ప్రజలకు విన్నపించుకున్నారు, మంచి నీటి ట్యాంకు కొత్త నల్లాలను ఏర్పాటుచేసిన అర్బాజ్ ను వార్డు ప్రజలు కొనియాడారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యం

**కోరుట్ల, జూలై 23(వార్త వేదిక సూర్య):**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. కథలాపూర్ మండలాధ్యక్షులు మల్యాల మారుతి అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్జిస్ కింద గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేసిందన్నారు. ద

ప్రధాని మోదీ తెలంగాణ అభివృద్ధి కి రూ.పన్నెండు లక్షల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. పది యేండ్ల బిఆర్ఎస్ ,ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీ లో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులకు చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచులు అప్పులతో ఆత్మహత్య చేసుకున్నాన్నారు.. బీజేపీకి బూత్ స్థాయినుంచి కార్యకర్తలే బలమన్నారు.వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు ఖచ్చితంగా గెలిపించుకుంటామన్నారు.ప్రధాని మోదీ అందించే




పథకాలను గురించి గ్రామాల్లోని ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు.

జిల్లా నాయకత్వం మీకు అండగా ఉంటుందని.. ఎప్పుడు పిలిచినా సరే ప్రచారానికి వస్తామన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లోని ప్రతి వార్డ్ సభ్యుడు,జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం కైవసం చేసుకోవాలని దిశా నిర్దేశం చేసారు.మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ మండలంలోని 19 సర్పంచ్ లు,13 ఎంపిటిసిలు,జడ్పిటిసిలు గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు,రాష్టంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు




తీవ్రంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి,జిల్లా కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్,మాజీ అధ్యక్షులు కంటే సత్యనారాయణ,సీనియర్ నాయ కులు వెంకటేశ్వర్రావు, గాందరి శ్రీనివాస్ బద్రి సత్యం,శ్రీనివాస్, ఆనంద్ రెడ్డి,అంజయ్య,గట్ల అంజయ్య,వేముల నారాయణ, జిల్లా సత్య నారాయణ,దయ్య లక్ష్మీనర్సయ్య,ప్రతాప్,బీజేవైఎం అధ్యక్షులు అరెశివ, జెలందర్,అశోక్, సునీల్,లింగం,ప్రవీణ్,శ్రీకర్,ప్రణీత్ పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమీక్ష

**- వర్షాకాల సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 23(వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తమ క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, వర్షాకాలంలో తలెత్తే డ్రైనేజీ సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా డ్రైనేజీ బ్లాక్ అయినా లేదా ఓవర్‌ఫ్లో అయినా, వాటిని తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అంతే కాకుండా, వివిధ అభివృద్ధి పనులలో పెండింగ్‌లో ఉన్న వర్క్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యం మరియు భద్రతకు అత్యంత



ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు తగ్గట్టుగా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో



జీహెచ్ఎంసీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికిరణ్, హెచ్ఎండబ్ల్యుఎస్ లక్ష్మి, జీహెచ్ఎంసీ ఈఈ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ మెమోరండం సమర్పణ

**రాజేంద్రనగర్ ఆర్డీఓ, శంషాబాద్ తహసీల్దార్‌కు వినతిపత్రాలు ఇచ్చిన ఉపాధ్యాయ సంఘాలు**

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 23(వార్త వేదిక సూర్య):**
ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మూడు దశల పోరాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
ఈ దశల వారీ పోరాటంలో భాగంగా బుధవారం రాజేంద్రనగర్ ఆర్డీఓకి, అలాగే శంషాబాద్ తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల కొరత, పెండింగ్ బిల్లులు, పదోన్నతులు, బదిలీల ఆలస్యం వంటి సమస్యలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన డిమాండ్లు అన్ని కేడర్లకు సంబంధించి బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలి. జిహెచ్ ఎం, స్కూల్ అసిస్టెంట్ పి హెచ్- హెచ్ ఎం, ఖాళీలను పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలి. జి ఓ నెం.25ను సవరించి, ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చేయాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించేలా, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాటు చేయాలి.




పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలి. జి పి ఎస్ రద్దు చేసి, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి. రిటైరైన ఉపాధ్యాయులకు పెన్షన్ బెనిఫిట్లు వెంటనే మంజూరు చేయాలి. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, జిల్లా ఉపాధ్యక్షులు రాములయ్య, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు యాదగిరి, ఉపాధ్యక్షుడు సాదత్ అలీ, జిల్లా బాధ్యులు సీతయ్య, మండల కార్యదర్శి నందన, శంషాబాద్ మండల అధ్యక్షుడు బాలరాజు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మహాలక్ష్మి పథకం విజయోత్సవ సంబరాలు

**- కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్**

**కోరుట్ల, జూలై 23(వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని ఈ మేరకు మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంపై రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుతున్నట్లు వైస్ చైర్మన్ & ఎండి తెలిపినారు. ఎం.డి ఆదేశాల మేరకు కోరుట్ల డిపోలో మహాలక్ష్మి సంబరాలు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దివాకర్ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది. అలాగే ప్రతిరోజు ఉద్యోగాలకు వెళ్లే మహిళలు విద్యార్థులు కూరగాయలు అమ్మే మహిళలు ను సత్కరించి వారికి బహుమతులు అందజేయడం జరిగిందని అలాగే విద్యార్థులతో మహాలక్ష్మి పథకంపై వ్యాసరచన పోటీలను కూడా నిర్వహించడం జరిగింది. అందులో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా బహుమతులు అందజేయడం జరిగింది అలాగే మహిళలు మహాలక్ష్మి పథకంపై




వారి సందేశాన్ని చాలా చక్కగా వారి మాటల్లో వివరించడం జరిగిందని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




ఈ కార్యక్రమంలో కోరుట్ల డిపో మహిళా ఉద్యోగులు ఆఫీస్, ట్రాఫిక్, గ్యారేజ్, సూపర్వైజర్ లు, సెక్యూరిటీ సిబ్బంది బస్టాండ్ లోని ప్రయాణికులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల

**కోరుట్ల, జూలై 23(వార్త వేదిక సూర్య):**
భారతీయ జనతా పార్టీ మల్లాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్థానిక ఎన్నికలు ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్లా మండల కార్యశాల మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు శ్రీ గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథి లు జగిత్యాల్ జిల్లా బిజెపి అధ్యక్షులు యాదగిరి బాబు,మల్లాపూర్ మండల బిజెపి ఇంచార్జి వడ్డెపెల్లి శ్రీనివాసన్ అలాగే మల్లాపూర్ మండల ప్రభారీ పీసు రాజేందర్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీధర్మం వైపు మొగ్గు చూపుతుందని,నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాల్లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం నుండి ఇస్తున్నారు అని, బిజెపి లో కుటుంబ పాలన లేదని, స్థానిక ఎన్నికలలో విజయం సాధించే దిశగా కార్యకర్తలు పని చేయాలని, దేశంలో ప్రతి పౌరుడు దేశాభివృద్ధికై పాటుపడాలని,దేశంలో ప్రతి పౌరుడి ఎదుగుదలే బిజెపి లక్ష్యమని, అది మనం నమ్మిన సనాతన ధర్మం తోనే సాధ్యమౌతుందని, త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బిజెపి కే పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, నేటి నుండి బిజెపి ప్రతి కార్యకర్త ఒక ఆయుధం గా మారి స్థానిక ఎన్నికల్లో బీజేపీ అంటే ఏంటో చూపాలని, రానున్న ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని అన్నారు .ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల్ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి,బిజెపి ఉపాధ్యక్షులు గుయ్య మల్లేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పందిరి నాగరాజు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి వాకిటి తిరుపతి, బిజెపి ఉప అధ్యక్షులు భూమా గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు గుగ్లావత్ రాజేందర్, బిజెపి ప్రధాన



కార్యదర్శి ఆకుల సతీష్ ,, కృష్ణమాచారి,కిషన్ మోర్చా అధ్యక్షులు కుర్మా రాజారెడ్డి, కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వేణు, మల్లాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు ముస్కరి రాజకుమార్ బూత్ అధ్యక్షులు గోవర్ధన్, శ్రీనివాస్,రాజగౌడ్,ఎర్ర రాజు,,కొడిమ్యాల రాజేందర్, మనోజ్, వెంకటేష్, రాజు, రాజశేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు



## శ్రీ శివ సూర్య రామాలయానికి విరాళం అందజేసిన చిలుక మధుర ఉపేందర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జూలై 23(వార్త వేదిక సూర్య):** సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శివ సూర్య రామాలయ దేవాలయ నిర్మాణానికి ఒక లక్ష (? 1,00,000/-) రూపాయలను విరాళంగా ఇచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు వక్కలంక శ్రీనివాస్, జగని రామూర్తి, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**కష్టజీవుల కన్నీలను రేషన్ కార్డులతో తీర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షులు దోనూరు జైపాల్ రెడ్డి**

**ఇండ్ల స్థలాలు, ఇండ్లు రేషన్ కార్డులు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్**

**అన్నపూర్ణ రాష్ట్రంగా మార్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలలో గెలిపిస్తాం**

**కుటుంబ పాలనను గద్దె దించింది ప్రజలే**



**సంస్థాన్ నారాయణపురం, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇండ్లు ఇండ్ల స్థలాలు లేక బడుగు బలహీన వర్గాల ప్రజలు అనేక సమస్యలతో జీవన సాగిస్తున్నారని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు నిలువు నీడ ఉండేందుకు ఆకలి బాధలు తీర్చేందుకు ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి ఇవ్వాలని దృఢ సంకల్పంతో పేద రాజకీయాలకు అతీతంగా సామాన్య ప్రజలకు అందే విధంగా చూడాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల మేరకు రాష్ట్రంలోని పేద ప్రజలకు సంక్షేమ కోసం పథకాలు అందే విధంగా ప్రయత్నిస్తూ అన్ని వర్గాల ప్రజలకు రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సర్పంచుల. సంఘం మాజీ మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి. ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా తొమ్మిది సంవత్సరాలు కాలయాపన చేసి ఇండ్లు రేషన్ కార్డులు ఇంటి స్థలాలను ఇవ్వలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కొద్ది కాలంలోనే ఇచ్చిన వాగ్దానాలను అమలుపరుస్తూ దేశం లోనే మొట్టమొదటి స్థాయిగా అమలు పరిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. బంగారు తెలంగాణ అని భవిష్యత్తు మారుతుందని ఎన్నో మాటలు గొప్పగా చెప్పిన గత ప్రభుత్వ పాలకులు వారి ఆస్తులను కాపాడడం కోసం బంగారు తెలంగాణ అని చెప్పుకొని తిరిగారు కానీ బంగారు తెలంగాణలో ఆకలి కేకలు చావుల ఆర్తనాదాలు వారికి కనిపించలేవు. రాష్ట్రం రావణ కాష్టంగా మారిన వేలకొద్దీ ఎకరాల భూములను కొంతమంది వ్యక్తులు స్వాధీన పరు చుకున్న నిమ్మకు నీరతకుండా వివరించారు బంగారు తెలంగాణలో బతుకుదెరువు లేక సరైన పని దొరకక రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అనునిత్యం ఇతర ప్రాంతాలకు వలస పోయి జీవనం సాగించిన అమాయక ప్రజలు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులతో ఆనందంగా స్వాగతిస్తున్నారు రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గంలో మరోసారి అన్ని మండలాలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం కాయం ప్రజలు ప్రజాస్వామ్య వాదులు విద్యార్థులు మేధావులు యువకులు ఒకవైపు ఆలోచన చేస్తున్నారు రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికార పీఠాన్ని కల్పించాలని అన్నారు.

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ మధ్యకాలంలోనే శ్రీశైలం నక్కలగండి ఎత్తిపోతల పథకాన్ని సర్వేలు నిర్వహించి శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి రాచకొండ ప్రాంతంలో ఆరు టీఎంసీల ప్రాజెక్టు నిర్మాణానికి తలపెడితే ఇక్కడి రైతందానికి దాదాపు 20వేల ఎకరాల భూమికి నీరు అందించే అవకాశం ఉందని సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు రెండున్నర సంవత్సరంలో పూర్తి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ. మండల శాఖ అధ్యక్షులు కరెంటు శ్రీను నాయక్ మాజీ మండల అధ్యక్షులు ఏపూర్ సతీష్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి రత్తిపెల్లి యాదయ్య నోముల మాధవరెడ్డి మానుపాటి సతీష్ శేఖర్ రెడ్డి అంతటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**గట్టుప్పల మండలాన్ని అన్ని విధాలా అబివృద్ధి చేస్తా**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**గట్టుప్పల, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. గట్టుప్పల మండల కేంద్రంలో ఎస్వి ఫంక్షన్ హాలో బుధవారం ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎమ్మెల్సీ నెలకంటి సత్యం తో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గట్టుప్పల మండలం కావాలని ఎన్నో సంవత్సరాలుగా డిమైండ్ ఉండేది నా రాజీనామా తోనే మండలం ఏర్పడిందని అన్నారు. హైదరాబాద్ కు దగ్గరకు ఉన్న మునుగోడు ప్రాంతం వెనుకబడి ఉందని మునుగోడు నియోజకవర్గాన్ని కలెక్టర్ దత్తత తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠిని కోరారు. కొత్త మండలంగా ఏర్పడ్డ గట్టుప్పల మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు భవనాలు సరైన రోడ్లు లేవని మండలన్నీ అన్నీ విధాలా అబివృద్ధి చేసే బాధ్యత నాదని అన్నారు.





పేదలకు ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సన్న బియ్యం రెషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పథకాలను అమలు చేస్తుందని కొత్తరేషన్ కార్డుల కోసం సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేదలకు ఇప్పించి సన్న బియ్యం ద్వారా వారి కడుపు నింపలన్నదే మా లక్ష్యమని ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను ఇస్తుందన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని అన్నారు. ఎమ్మెల్సీ నెలకంటి సత్యం మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందాలని అధికారులకు చెప్పడం హర్షనియమాని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ప్రజల్లో ముందుకెళ్తున్నారని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీళ్ళందించాలని మునుగోడు ప్రాంతంలో ఫార్మా కంపెనీల అనుమతులను రద్దు చెయ్యాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెలకంటి సత్యం, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీవో శ్రీదేవి అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, డిసిసిబి చెర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,డీఎస్ఓ అధికారులు, తహశీల్దార్ రాములు ,ఎంపిడిఓ మధవరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సుకన్య,సెక్రెటరీ షఫి కాంగ్రెస్ నాయకులు నామని జగన్నాథం, నామని గోపాల్, కంచు కట్ల సంపత్, విరమల్ల శ్రీషేలం, రావుల రమేష్,సామల యాదయ్య, చెరుపల్లి ఆంజనేయులు, కర్నాటి శ్రీనివాస్, పెసరకాయల నర్సిరెడ్డి, బిమాగాని మల్లేశం,రావుల పర్వతలు నామని బుచ్చయ్య, దోర్నాల అంజయ్య భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ఉద్యమ నాయకులుగా ప్రజల మదిలో
# నిలిచిపోయిన కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుత నందన్

**గట్టుప్పల, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** బాల్యంలోని చదువు మానేసి కార్మికుడిగా పనిచేస్తూ కార్మిక ఉద్యమ నాయకులుగా ప్రజల మదిలో అచ్యుతానందన్ నిలిచిపోయారని సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండశ్రీశైలం కొనియాడారు. బుధవారం గట్టుప్పల మండల కేంద్రంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి,సిపిఎం మాజీ పొలిటి బ్యూరో సభ్యులు విఎస్ అచ్యుత నందన్ చిత్రపటానికి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సమావేశంలో ఆయన మాట్లాడుతూ,వి ఎస్ అచ్యుతనందన్ వామపక్ష ఉద్యమానికి చేసిన కృషి తరతరాలుగా ఆదర్శంగా ఉంటుందని అన్నారు. వామపక్ష ఉద్యమం మరియు



ఉద్యమానికి విఎస్ అచ్యుతనందన్ మరణం తీరని లోటని అన్నారు. అచ్యుతనందన్ ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, ఆయన ఆశయ సాధన కోసం సిపియం పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గ్రామాలలో పైరవి కారులు రేషన్ కార్డులు ఇప్పిస్తామని మూడు వేల నుండి 5000 రూపాయల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటిమల్లేశం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, వల్లూరి శ్రీశైలం, కర్నాటి వెంకటేశం, టేకుమెట్ల కృష్ణ, పడసబోయిన యాదగిరి, పెద్దగాని నరసింహ, రావుల నరసింహ, సత్తయ్యతదితరులు పాల్గొన్నారు.

# నాగంవారిగూడెం,గొల్లగూడెం గ్రామాలకు వెంటనే బీటీ రోడ్డు వేయాలి

**అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలి: సుర్వి రాజు గౌడ్**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** మండలం అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని హాబిటేషన్ గ్రామాలైన గొల్లగూడెం,నాగంవారిగూడెం గ్రామాలకు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత ఐదు ఆరు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వాలకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని వర్షాకాలం వచ్చిందంటే ఆ గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా బురదమయమై వరదలు వచ్చినప్పుడు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆ సమస్యను తీర్చడం కోసం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు వెంటనే స్పందించి ఆ యొక్క రెండు గ్రామాలకు బీటీ రోడ్లను వేయాలని,అదేవిధంగా అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ షాపు లేక ఆ గ్రామ పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉచిత రేషన్ సరుకులు తెచ్చుకోవడానికి కిరాయి డబ్బులు పెట్టుకొని పక్క గ్రామపంచాయతీలు అయిన సర్వేల్ మరియు కోతులాపురం గ్రామాలకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే క్రమంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అందులోనూ వృద్ధులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని








దానికోసం యుద్ధ ప్రాతిపదికన అల్లందేవిచెర్వు గ్రామంలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలనే రెండు ప్రధాన డిమాండ్లతో ఈరోజు బిజెపి సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డి ఈ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ గొల్లగూడెం భూత అధ్యక్షులు గోధుమగడ్డ జంగారెడ్డి ముక్కర్ల లింగస్వామి యాదవ్ సుర్వి వెంకటేష్ గౌడ్ గోధుమ గడ్డ మహేందర్ రెడ్డి సుర్వి నరేష్ గౌడ్ సుర్వి శేఖర్ గౌడ్ ఎలిమినేటి రాజేందర్ రెడ్డి సామ రఘుమారెడ్డి వంటల రవి యాదవ్ గుండు లింగస్వామి గౌడ్ సుర్వి మహేష్ గౌడ్ వంటల లింగస్వామి యాదవ్ గోధుమగడ్డ నరేందర్ రెడ్డి నోముల జనార్ధన్ రెడ్డి అన్యాలపు లింగస్వామి ఎలిమినేటి శ్రీనివాసరెడ్డి సుర్వి శేఖర్ గౌడ్ వంటల మహేష్ యాదవ్ మరియు అల్లం దేవి చెరువు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన వాకిటి

**వలిగొండ, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన నల్ల సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల సాయిలు కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహా యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నర సింహస్వామి దేవస్థానం ధర్మకర్త కొడితాల కర్ణాకర్, మహిపాల్ రెడ్డి, పోలెపాక నరసింహ, కొప్పుల బాలరాజు, రెబ్బాస్ సత్తయ్య, దామెర అంజయ్య, జినుకల మల్లేష్, మర్రి ముత్యాలు, చిలకమర్రి శ్రీనివాసాచారి, సత్తిరెడ్డి, జినుకల బాల రాజు, బాల నరసింహ, బత్తిని వెంకట్, ఆకుల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.






## జననేత కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి
# ప్రజలతో ముఖాముఖి

**సంస్థాన్ నారాయణపురం,జూలై23 (వార్తా వేదిక సూర్య):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నియోజకవర్గంలోని గ్రామాలను సందర్శిస్తూ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరంట్రోత్ శ్రీను నాయక్. మండలంలోని. డాకు తండా. రాధానగర్ తండా. పొర్లగడ్డ తండా. గిరిజన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు గ్రామంలో పలు సమస్యల పైన అధ్యయనం చేస్తూ గ్రామ అభివృద్ధికి వివిధ రకాల నిధులతో అభివృద్ధిపరిచేందుకే ఈ కార్యక్రమాన్ని రాజ్ గోపాల్ రెడ్డి ఏర్పాటు చేశారని తెలిపారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ ఎంపీపీలు .మాజీ సర్పంచులు మాజీ వార్డ్ మెంబర్లు సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు కార్యకర్తలు అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.



## సిపిఐ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలి

**వలిగొండ, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** ఈ నెల 29న మండలకేంద్రంలో నిర్వహించనున్న సిపిఐ జిల్లా 4 వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర



ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ ప్రభుత్వ ఆస్థులను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ ప్రాంత రైతుల చిరకాల కోరిక సాగునీటి కాల్వలు భీమలింగం కాల్వ, ధర్మారెడ్డిపల్లి కాల్వ, బునాదిగాని కాల్వను అభివృద్ధి పర్చి రైతులకు సాగునీరు అందించాలని అన్నారు. నిరుద్యోగ సమస్యను అధిగమించడానికి ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పాలని అన్నారు. ఈ నెల 29 న జరుగనున్న సిపిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యానాల దామోదర్ రెడ్డి, బోడ సుదర్శన్, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, సల్వాద్రి రవీందర్, మచ్చ లక్ష్మీనారాయణ, ఎడవెల్లి వేమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**వలిగొండ, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో బుధవారం హైదరాబాద్‌లోని అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో 26 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి అద్దాలు అవసరమైన వారికే తక్కు ధరకే అద్దాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సంపూర్ణ, ఫయాజొద్దీన్, సిబ్బంది మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలు బంద్ విజయవంతం

**గట్టుప్పల, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** గట్టుపల మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రైవేట్ స్కూల్ ప్రైవేట్ స్కూలు బంద్ చేయడం జరిగింది. విద్యర్థుల సమస్యల పట్ల వామపక్ష విద్యార్థి సంఘం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి జిల్లా నాయకులు సుధాకర్ కర్నాటి వెంకటేశం డివైఎఫ్ఐ మండల కార్యదర్శి టేకుమట్ల కృష్ణ మండల నాయకులు మలిగే శివ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 23/07/2025, బుధవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 9,40,122/-**

**శ్రీ స్వామి వారికి 340 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 17,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 64,600/- |
| కైంకర్యములు | - | 1000/- |
| సుప్రభాతం | - | 4900/- |
| బ్రేక్ దర్శనం | - | 69,300/- |
| వ్రతాలు | - | 12,000/- |
| వాహన పూజలు | - | 2,200/- |
| VIP దర్శనం | - | 90,000/- |
| ప్రచారశాఖ | - | 6,300/- |
| పాతగుట్ట | - | 7,990/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,55,000/- |
| యాదఋషి నిలయం | - | 40,440/- |
| సువర్ణ పుష్పార్చన | - | 23,832/- |
| శివాలయం | - | 4000/- |
| శాశ్వత పూజలు | - | 5000/- |
| పుష్కరణి | - | 350/- |
| ప్రసాదవిక్రయం | - | 4,34,210/- |
| లాకర్స్ | - | 80/- |
| అన్నదానం | - | 52,298/- |
| ప్రసాద వితరణ | - | ---- |
| లీజస్ | - | 2000/- |
| ఇతరములు | - | ----- |








## డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే..

**మోత్కూరు, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** గత కొద్ది రోజులుగా కాలుకు శస్త్ర చికిత్స జరిగి విశ్రాంతి తీసుకుంటున్న డిసిసి ఉపాధ్యక్షుడు పైళ్ళ సోమిరెడ్డిని స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్. బుధవారం నాడు సోమిరెడ్డి నివాసంలో పరామర్శించారు. కాలుకు జరిగిన ప్రమాదం త్వరగా కోలుకొని మళ్లీ యధావిధిగా సోమిరెడ్డి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**వలిగొండ, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ పల్లవికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ



బదిలీలు, ప్రమోషన్ షెడ్యూల్ విడుదల చేయాలని, 25 జి ఓ ను సవరించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, రిటైర్డ్ ఐన వారికి ఫెన్షన్ బెనిఫిట్స్ విడుదల చేయాలని, వివిధ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, ముత్యాలు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, జిలాని, సైదారెడ్డి, బిక్షపతి, వెంకటయ్య, స్వామిరాజ్, ప్రభాకర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూరు ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శిగా గుర్రాల నాగరాజు

**మోటకొండూరు, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం లోని ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు .ఈ ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు తోటి జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలు వెలికి తీసి అధికారుల ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.



## పాముల పట్టి ప్రాణాలు కాపాడుతాడు డాక్టర్ వెంకటేష్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** ఇటీవల కురిసిన వర్షాలకు అడవిలో పచ్చని పొలాలలో. పుట్టలల్లో. పొదలలో తల దాచుకోని నివసించే పాములు. ఇండ్లలోకి రావడంతో చుట్టుపక్కల ప్రజలు భయభ్రాంతులకు గురవుతు న్నారు. ప్రాణాలు సైతం అరచేతిలో పెట్టుకొని ఇబ్బం దులు ఎదుర్కొంటున్న రోజులు పాము కనిపిస్తే వెంటనే డాక్టర్ వెంకటేశం కు సమాచారం ఇచ్చినట్లయితే వెంటనే స్పందించి



పాములను పట్టుకొని సురక్షితంగా అడవిలో వదిలేస్తారు. పాములు కనిపిస్తే పరిగెత్తే జనం ఇబ్బందులకు గురికాకుండా గత 30 సంవత్సరాల నుండి ప్రజలకు సేవ చేస్తూ అందుబాటులో ఉంటూ వారికి కావలసిన ఔషధ గుణాలు అందిస్తూ డాక్టర్ వెంకటేశం ముందుకు సాగుతున్నారు ప్రజల ఆశీర్వాదాలు శ్రీరామరక్షగా భావిస్తూ ఎవరికైనా పాము ఎదురైనా పగబట్టిన వెంటనే నాకు ఫోన్ చేసిన వెంటనే స్పందిస్తానని తెలిపారు.

## అక్షరాంజలి పుస్తకావిష్కరణ

**భూదాన్ పోచంపల్లి, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని భీమనపల్లి గ్రామంలో స్వర్గీయ దేవరకొండ ముత్యాలు చారి దశమ వర్ధంతి సందర్భంగా అక్షరాంజలి పుస్తకాన్ని ప్రముఖ కవి వడ్డేపల్లి రాజేశ్వర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు సమాజ చైతన్యవంతం కోసం తమ రచనలు చేయాలని అన్నారు. దేవరకొండ సదానంద బ్రహ్మచారి రూపొందించిన అక్షరాంజలి పుస్తకం చాలా బాగుందని కొనియాడారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు పాండాల మహేశ్వర్, ఇటికోలు గౌరీ శంకర్ , దేవరకొండ గుట్టాచారి , ఓంకారాచారి , సదానంద బ్రహ్మచారి, ఎర్రోజు భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలను చైతన్యం చేయడమే మన ఆలోచన సాధన సమితి లక్ష్యం

**- మాస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కటికం నర్సింగ్ రావు**

**మోత్కూరు, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో 65% పైగా ఉన్న బీసీలు విద్య, వైద్య,. రాజకీయంగా పూర్తిగా వెనుకబడిపోయారని మన ఆలోచన సాధన సమితి. (మాస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కటికం నర్సింగ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆ సంఘం మండల నాయకులు లింగంపల్లి రఘువర్ధన్ రావు నివాసం వద్ద ఏర్పాటుచేసిన మండల ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో 12,270 గ్రామాలు ఉన్నాయని అన్ని రాజకీయ పార్టీలు బీసీలను జెండాలను మోయించు కుంటూ జిందాబాద్ కొట్టించుకుంటున్నారే తప్పా రాజకీయంగా ఎదగనీవ్వకుండా కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. రాజకీయ అన్ని పార్టీలు తమ స్వార్థం కోసం రాష్ట్రంలో అనేక ఉచిత సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలతోపాటు అందులో ఉన్నా బీసీలు కూడా సంక్షేమ పథకాలు ఉండటంతో పాటు ఆ పథకాలకు అలవాటుకు పడి బీసీలు అన్ని రంగాలలో ముందుకు సాగలేక పోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 12, 270 గ్రామాలు ఉన్నాయని అందులో ఎస్సీ , ఎస్టీ ఇతర గ్రామాలు తీసివేస్తే 10 వేల గ్రామాలు ఉంటాయని ఆ 10 వేల గ్రామాలలో 3500 గ్రామాలలో మన ఆలోచన సాధన సమితి( బీసీ ) జెండాలను ఎగరవేస్తే బీసీలను సంపూర్ణంగా చైతన్యం తీసుక వచ్చినట్లేనని తద్వారా రాష్ట్రంలో రాజ్యాధికారం బీసీల దేనని నర్సింగ్ రావు చెప్పారు. దేశంలో బీసీలు చైతన్యం లేక ఇంకా పేదరికం ఆకలి ,నిరుద్యోగం, నయవంచన,



దోపిడికి గురవుతున్నారని 27 కులాలు సంచార జాతులుగా జీవిస్తున్నారని ఆందోళన చేశారు. చట్టసభలలో బీసీల వాటా బీసీలకే చెందాలంటే అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నా బీసీలు కలిసికట్టుగా ఒకటై స్థానిక ఎన్నికల నుంచి శాసనసభ పార్లమెంట్ ఎన్నికలు దాకా రాజ్యాధికారం దిశగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బీసీలలో చైతన్యం తీసుకురావడం కోసమే రాష్ట్రంలో ప్రతి పల్లెలలో మన ఆలోచన సాధన సమితి జెండాలను ఎగిరే వేయడంతో పాటు మాస్ పనిచేస్తుందని తెలిపారు.

ఈ సమావేశానికి మన ఆలోచన సాధన సమితి మండల నాయకులు లింగంపల్లి రఘువర్ధన్ రావు, మోత్కూరి బ్రహ్మ ఆచార్య అధ్యక్షతన వహించారు.

ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి చుక్క సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు గుణగంటి చంద్రశేఖర్ గౌడ్, వివిధ సంఘాల నాయకులు కలిమెల నర్సయ్య, బొడ్డుపల్లి మైసయ్య, మహమ్మద్ రఫీ, పోచం సోమయ్య, మరాఠీ అంజయ్య, దామెరోజు సత్యనారా యణ, పట్టూరి అంజయ్య, మర్రి ఆనందం, అర్థ ప్రతాప్,సారగండ్ల నర్సయ్య , పట్టురి కోటయ్య, వారాల నరేష్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, మమ్మద్ మైబెల్లి , కొయ్యలకారి జహంగీర్, బీసు మధు, తొగిటి మనోహరచారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యరంగ సమస్యలు పరిష్కరించాలని విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఆత్మకూరు (ఎం), జూలై 23 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈరోజు ఎస్ఎఫ్ఐరాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను ఆత్మకూరు మండలంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు రితిక్, ప్రణయ్ మాట్లాడుతూ...ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని, ప్రభుత్వ బడులలో సౌకర్యాలు లేని, ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్త కాలు దుస్తులు అందించలేదని,మరోవైపు ప్రవేటు విద్యాసంస్థల్లో విచ్చలపేట ఫీజుల దోపిడీకి విద్యార్థులు గురవుతున్నారని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ గత ఆరు సంవత్సరాల నుంచి 8150 కోట్లు పెండింగ్లో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులను వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ



మంత్రిని కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగాఈ విఫలమైందని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ విద్యాసంస్థలు అంటేనే గురుకులాలని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో రోజుకు ఫుడ్ పాయిజన్ జరిగింది అనేక విద్యార్థులు చనిపోతున్న కనీసం మంత్రులు గాని ఎమ్మెల్యే గాని అధికారులు కూడా చూసి చూడ నట్లుగా వ్యవహరిస్తున్నారని, గురుకులాలో పూర్తిగా అధ్యయనాలు కొనసాగుతున్నాయని సంక్షేమ హాస్టల్ లు శిథిలా వ్యవస్థలో ఉన్నయని, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి,ప్రైవేట్ కార్పొరేట్,గురుకుల విద్యాసంస్థల్లో జరిగిన ఆత్మహత్యలపై సమగ్రమైన విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలి,అద్దె భవనంలో నడుస్తున్న ఎస్ఎంఎచ్ హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వానికి చలనం రావడం కోసం బంద్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వేముల బిక్షం, సత్యనారాయణరెడ్డి, ఏపూరి బుగ్గ రాములు, ఎరుకల వెంకన్న,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**మోత్కూరు, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** ఉపాధ్యాయ, ప్రమోషన్లలను బదిలీ షెడ్యూల్‌లను తక్షణమే విడుదల చేసి ఈ నెలాఖరులోగా ప్రక్రియను పూర్తిచేయాలని యు.ఎస్. పి .సి. జిల్లా నాయకులు అక్కనపల్లి వెంకటాచారి, మిర్యాల దామోదర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం నాడు ఈ మేరకు ఉపాధ్యాయుల సంఘాల పోరాట కమిటీ( యూ.ఎస్.పి.సి.) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యలు పరిష్కారించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి. ఏ.ఎస్.ఓ. కృష్ణ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన జిల్లాలకు డి.ఈ.ఓ. పోస్టులను రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ డివిజన్ లకు డిప్యూటీ డి.ఈ.ఓ , నూతన మండలాలకు ఎం.ఈ.ఓ లను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల వివిధ రకాల బిల్లుల చెల్లింపులు వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలకు 5571 ఖాళీగా ఉన్న పి.ఎస్. హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేయాలని, పండిత్ పి.ఈ.టీ.ల అప్ గ్రేడ్ ప్రక్రియ పూర్తయినందున జీ.వో.




2,3,9,10లను రద్దుచేసి జి.ఓ.11,12 లను ప్రకారం పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాలో జరిగిన పైరవీ డిప్యూటేషన్ లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలన్నారు. కేజీబీవీ మోడల్ పాఠశాల ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని , సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. కే.జీ.బీ.వీ యు .ఆర్. ఎస్ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలను చెల్లించాలన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పి.ఈ.టి. పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులకు పర్యవేక్షణ అధికారాలను నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని . విద్యారంగంలో ఎన్జీవో జోక్యాన్ని నివారించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాండ్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఉపాధ్యాయ, విద్యా రంగసమస్యల పరిష్కరణకై ఆగస్టు 1న రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో ధర్నాలు, 23న హైదరాబాద్ లో మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల యు. టి.ఎఫ్. మండల అధ్యక్ష, కార్యదర్శులు దర్శనం వెంకన్న, అన్నారం సత్తయ్య నాయకులు తొర్ర ఉప్పలయ్య, అశోక్, డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బోళ్ళ హన్మంత్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం నాయకులు చిరుమర్తి యాదయ్య, బండారు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్

**భూదాన్ పోచంపల్లి, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, పిడిఎస్‌యు, ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పోచంపల్లిలో విద్యా సంస్థల తరగతులు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి శీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా కనీసం విద్యాశాఖకు మంత్రిని కేటాయించకుండా, విద్యారంగాన్ని గాలికి వదిలేసిందని, విద్యపై చిత్తశుద్ధి ఏంటో ప్రభుత్వ నిరూపించుకుందని విమర్శించారు.

గురుకుల పాఠశాలలో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని,




మరోవైపు ఫుడ్ పాయిజనింగ్ అయి విద్యార్థులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కనీసం టాయిలెట్ సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. స్కాలర్షిప్లు, ఫీజు రీయంబర్మెంట్స్ విడుదల కాకపోవడంతో చాలామంది విద్యార్థులు ఫీజు కట్టుకోలేక చదువుకునే మధ్యలోని ఆపివేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలకు, ఓట్ల రాజకీయాలకు వందల వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు తప్ప విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం దృష్టి సారించడం లేదని, ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఓటర్లకు గాలాలు వేస్తూ, అనంతరం గాలికి వదిలేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని నియంత్రించాలని , పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మంచాల మధు, దుబ్బాక జగన్, నాయకులు శివ, గోరుగంటి ముత్యాలు, పో త గల నరసింహ, సిరివల్లి స్వప్న, ప్రగతి, రాధిక ,ఝాన్సీ, పరిమళ,మాధురి,లావణ్య, అనూష ,శివ ,తదితరులు పాల్గొన్నారు .

# గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలి

**సంజీవరెడ్డి- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గట్టుప్పల్**

**గట్టుప్పల, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** గంజాయి, డ్రగ్స్ మరియు మత్తుపదార్థాలకు ఆన్లైన్ బెట్టింగ్స్, లోన్ యాప్ లకు విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలని గట్టుప్పల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 24 నుంచి ఆగస్టు రెండు వరకు నిర్వహించే సైకిల్ యాత్రకు సంబంధించిన పోస్టర్ను డివైఎఫ్ఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సమాజ మార్పు కోసం, డ్రగ్స్ ను గంజాయిని అరికట్టాలని జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేస్తున్న డివైఎఫ్ఐ కమిటీకి అభినందనలు తెలియజేశారు. తెలిసి తెలియకుండా ఆన్లైన్ బెట్టింగ్ యాప్లలో డబ్బులు పెట్టి పోవడం వల్ల ఆత్మహత్యలు చేసుకుని అనేకమంది యువకులు 30ఏళ్లలోపు వాళ్లు రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన సంఘటనను గుర్తు చేశారు. ఎలాంటి లోన్ యాప్‌లకు, బెట్టింగ్ యాప్‌లకు విద్యార్థులు, యువకులు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. తెలియజేశారు. డ్రగ్స్ గంజాయిని రవాణా చేస్తున్న వారిపై, నిషేధిత యాప్లను ప్రమోట్ చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. మండలంలో ఎక్కడనైనా గంజాయి సేవిస్తున్నటువంటి



సమాచారం ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులను సైతం మూసి వేయించి మద్యం రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు.


ఈ కార్యక్రమంలో జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి, మండల అధ్యక్షులు టేకుమట్ల కృష్ణ, వ్యక్యాస మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్,మండల కమిటీ సభ్యులు మలిగా శివ, వల్లూరి శ్రీశైలం, చేనేత కార్మిక సంఘం నాయకులు కర్నాటి వెంకటేశం, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రామన్నపేట, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సుభాష్ సెంటర్ లో కేకు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, నాయకులు పున్న రమేష్, మొహమ్మద్ నాసర్, గోదాస్ పృథ్వీరాజ్, మొహమ్మద్ రెహాన్ ,సాల్వేర్ లింగం, జిల్లా వెంకటేశం, కొత్తపల్లి అబ్రహం కుమార్, మొహమ్మద్ అక్రమ్, కోట సుధాకర్ ,బొడ్డు శంకరయ్య ,గురుకుశివ, బత్తుల నవీన్ కుమార్, కేశవదాసు వెంకటేశం, మీర్జా బషీర్ బేగ్, మొహమ్మద్ మన్సూర్ అలీ ,కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, మేడి శంకరయ్య ,మహమ్మద్ మహబూబ్ అలీ మీర్జా, ఖదీర్ బేగ్ ,మొహమ్మద్ కరీం ,చింతల కృష్ణ మహమ్మద్ రిజ్వాన్ ,మొహమ్మద్ అజార్, కక్కినేని రవీందర్ ,మహమ్మద్ జానీ, గాదె నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## నేడు జిల్లా వ్యాప్తంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జూలై 23(వార్త వేదిక సూర్య):** గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజి పురపాలక, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ పురపాలక,ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వేడుకలు జిల్లాలోని పట్టణాలలో,మండల కేంద్రలలో ఘనంగా నిర్వహించాలని కోరారు.జన్మదిన వేడుకలలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొనాలని కోరారు

## కేతావత్ శ్రవంతి పైచదువుల కోసం 20,000వేల రూపాయలు అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

**దేవరకొండ, జూలై 23(వార్త వేదిక సూర్య):**
కొండ మల్లేపల్లి మండల పరిధి లోని గాజినగర్ గ్రామం లోని జేత్య తండా కు చెందిన కేతావత్ సంత్య కుమార్తె కేతావత్ శ్రవంతికి IITలో ఉతీర్ణత కావడంతో శ్రవంతి చదువుల ఖర్చులకు కూడా భారంగా మారింది శ్రవంతి చదువుల ఖర్చుల



నిమ్మితం బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ 20,000/- వేల రూపాయలను ఆర్థికసహాయం ను విద్యార్థికి అందజేశారు ఈ సందర్భంగా శ్రవంతితో మాట్లాడుతూ బాగా కష్టపడి చదివి ఈ ప్రాంతానికి మరియు తల్లితండ్రులకి మంచి పేరును తీసుకురావాలి అని ఆయన అన్నారు. శ్రవంతికి ఎప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతం

### - ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్

**దేవరకొండ, జూలై 23(వార్త వేదిక సూర్య):** ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ ఎఫ్ నాయకులు బుడిగ వెంకటేష్, వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ దేవం కొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి మండల కేంద్రంల లో ఉన్న ప్రైవేట్ స్కూలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనడం జరిగిందని,మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సైతం బంద్‌కు మద్దతు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో




ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు చీమటశివ,సభవత్ వినోద్,వట్టేపు శివకుమార్, నాయక్ సిద్ధార్థ, బట్టు శివ, చక్కని అరవిందు, రసమళ్ళ మహేష్, ఆర్,శ్రీకాంత్, ఆర్,మనోజ్, కొర్రగణేష్, భాను,అరవింద్, రాహుల్,ఎస్ఎఫ్ఐ ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల, కళాశాలలోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, జూలై 23(వార్త వేదిక సూర్య):** నాగార్జునసాగర్ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. బుధవారం ఆమె నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి తో కలిసి నాగార్జున సాగర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల ,కళాశాల వద్ద 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పాదాచారుల వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎం జె పి బిసి రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను సందర్శించిన సందర్భంగా పాఠశాల, కళాశాలలోని సమస్యలను కళాశాల యాజమాన్యం, స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.



ముఖ్యంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను కళాశాలగా అప్ గ్రేడ్ చేయడం, ఆ తదుపరి డిగ్రీ కాలేజ్ కావటం, పైలాన్ కాలనీ బీఈడీ కళాశాల తరలిపోవడం వల్ల బి సి రెసిడెన్సిల్ పాఠశాల,కళాశాలలో ప్రస్తుతం ఉన్న తరగతి గదులు సరిపోవటం లేదని, బీఈడీ కళాశాల భవనాన్ని వాడుకునేందుకు అనుమతించాలని, డిగ్రీ కళాశాలకు ఆదనపు తరగతి గదులు కావాలని, ప్రస్తుత మున్న తరగతి గదులకు మరమ్మతులు,టాయిలెట్స్ కావాలని వారు జిల్లా కలెక్టర్ ,ఎంఎల్ఏల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పాఠశాల, కళాశాలలోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని ఇందుకు పూర్తి వివరాలతో నివేదిక పంపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల/కళాశాలలోని విద్యార్థుల సంఖ్య, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దఊర స్పెషల్ ఆఫీసర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ ,ఈ డబ్ల్యు ఐ డి సి డి ఈ శైలజ ,బి రెసిడెన్సియల్ పాఠశాలల ఆర్సిఓ స్వప్న, ప్రిన్సిపల్ రవికుమార్, తదితరులు ఉన్నారు.

# కుమ్మరుల బోనాల జాతరను జయప్రదం చేయండి

### ఐకమత్యంతో ఏదైనా సాధించవచ్చు

### కుమ్మరులు రాజకీయంగా ఎదగాలి, ఉన్నత పదవులను అధిరోహించాలి : ఏడుకొండల వెంకటేశం

**దేవరకొండ, జూలై 23(వార్త వేదిక సూర్య):**
ఈనెల 27న ఆదివారం ధర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద కుమ్మరి శాలివాహన సంఘం బోనాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర నిర్వహిస్తున్నామని ఏడుకొండల వెంకటేశం అన్నారు. బుధవారం కుమ్మరి శాలివాహన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తోటపల్లి కిరణ్,కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఏరుకొండ రాము గార్ల ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో బోనాల పండుగ నిర్వహించినట్లుగా జిల్లా స్థాయిలో బోనాల పండుగ నిర్వహించేం దుకు జిల్లా స్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కమిటీకి ఏడుకొండల సత్యవతి వెంకటేశం బోనాల జాతర చైర్మన్గా, రాధారపు బిక్షపతి బోనాల జాతర వైస్ చైర్మన్గా, గంగాధర వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్గా ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని బోనాల జాతరను విజయవంతం చేయాలన్నారు. కుమ్మర్ల శ్రావణమాస తొలి బోనాల జాతర కు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. కుమ్మరులు ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించి కులానికి ఉపయోగ పడాలన్నారు. తాను మన కుమ్మరి కులానికి ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు.



కుమ్మరులను గ్రామదేవతల వద్ద పూజారులుగా నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతాలన్నారు. కుమ్మరి కుండలో దేవతామూర్తులకు బోనం సమర్పించడం అదృ ష్టంగా భావిస్తున్నానని అన్నారు.ప్రతి కార్యానికి కుండని ఉపయో గిస్తారని కుమ్మరుల ప్రాధాన్యత ప్రపంచానికి చాటి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా కుమ్మరి శాలి వాహన సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఏడుకొండల వెంకటేశం, తోటపల్లి కిరణ్లను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు తోటపల్లి కిరణ్, మండల అధ్యక్షుడు ఏరుకొండ రాము, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి ఎల్లయ్య, బొడ్డుపల్లి దశరథం, తోటపల్లి వెంకటయ్య, బత్తుల కృష్ణయ్య, అంజయ్య, గణపురం యాదయ్య,ఏరుకొండ వెంకటయ్య, బొడ్డుపల్లి బాలకృష్ణ, బొడ్డుపల్లి చంద్రమౌళి, మేడిపల్లి జంగయ్య, బత్తుల పరమేష్, బొడ్డుపల్లి రామకృష్ణ, బొడ్డుపల్లి రమేష్ చంద్ర,తోటపల్లి శ్రీనివాస్,ఏరుకొండ సైదులు, బత్తుల జంగయ్య, ఏరుకొండ రామచంద్రం, తోటపల్లి శ్రీను, నెల్లికంటి గోపి,ఏరుకొండ నరేష్, గణపురం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ యేకుల రాజారావు ఆధ్వర్యంలో అమెరికాలో రీసెర్చ్‌కు ఎంపికైన ప్రశాంత్ దేవకు ఘన సన్మానం

### యేనిక ప్రశాంత్ దేవను మరియు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేసిన నాయకులు

### ఆదర్శప్రాయమైన ప్రస్థానంపై నాయకుల ప్రశంసలు

**దేవరకొండ, జూలై 23(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా, చందంపేట మండలం, పెద్దమూల అనే మారుమూల కు గ్రామం నుండి ప్రస్థానం మొదలై పెద్దవుర మండలం చింతపల్లి గ్రామం లో ప్రాథమిక విద్యతో చిన్న గ్రామాల నుండి జీవనం మొదలుపెట్టి నేడు అంతర్జాతీయ ఖ్యాతి పొందిన అమెరికాలోని నార్త్ డకోటా స్టేట్ యూనివర్సిటీ (%చీణూఖ%)లో గ్రాడ్యుయేట్ రీసెర్చ్ అసిస్టెంట్‌గా వ్యవసాయ రీసెర్చ్‌కు ఎంపికైన యేనిక ప్రశాంత్ దేవను బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని పాల కేంద్రం గెస్ట్ హౌస్‌లో వివిధ సంఘాల నాయకులు యేనిక ప్రశాంత్ దేవను మరియు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ప్రశాంత్ సాధించిన విజయంపై ప్రత్యేకంగా ప్రశంసల వర్షం కురిపించారు. ఈసందర్భంగా డాక్టర్ యేకుల రాజారావు మాట్లాడుతూ, పెద్దమూల వంటి మారుమూల గ్రామం నుండి ప్రశాంత్ అమెరికా వరకు చేరుకోవడం మనందరికీ గర్వకారణం. ఇది కేవలం అతని వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, కృషి, పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని నిరూపించిన గొప్ప ఉదాహరణ.” అని అన్నారు. మరియు యేకుల సురేష్ మాట్లాడుతూ ప్రశాంత్ ప్రయాణాన్ని స్ఫూర్తిదాయకంగా అభివర్ణిస్తూ, “అనేక ఆర్థిక,



సామాజిక అడ్డంకులను అధిగమించి ప్రశాంత్ ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయం. యువత అతడిని ఆదర్శంగా తీసుకుని తమ లక్ష్యాలను సాధించుకోవాలి” అని పిలుపునిచ్చారు. మరియు గురుకుల ఉపాధ్యాయులు చేపూరి చెన్నయ్య మాట్లాడుతూ, “ప్రశాంత్ కేవలం ఉన్నత చదువులకే కాకుండా, వ్యవసాయ పరిశోధనల్లో భాగస్వామి కావడం ద్వారా మన దేశ వ్యవసాయ రంగానికి కూడా మేలు చేస్తారని ఆశిస్తున్నాం. ఇది సమాజానికి అతడు అందించే గొప్ప సేవ” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో నాయకులు బోయిని చంద్రమౌళి, అడ్వకేట్ నూనె సురేష్ మాట్లాడుతూ ప్రశాంత్ దేవ అంకితభావం, దృఢ సంకల్పాన్ని కొనియాడారు. ప్రశాంత్ విజయం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశానికి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నాయకులు సలి చీమల పర్వతాలు, జాగటి జనార్ధన్, అన్ని మల్ల యాదయ్య లతో పాటు వారికుటుంబ సభ్యులు యశ్వంత్, సాయిశ్రీ, బంధువులు ఎర్ర వెంకటయ్య, మిత్రుడు వల్కి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సన్మాన కార్యక్రమం ప్రశాంత్ దేవ పట్టుదల, కృషికి దక్కిన గుర్తింపుగా నిలిచింది.

# విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### పిడిఎస్ యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పివైఎల్

**నల్లగొండ, జూలై 23(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా పి డి ఎస్ యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పి వై ఎల్ ఇతర వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన బందు పిలుపు సందర్భంగా, నల్లగొండ జిల్లా కేంద్రంలో విద్యాసంస్థలను బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ఇన్చార్జి ఇందూరు సాగర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ,పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే పవన్, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి వి చారి, మాట్లాడుతూ, పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో విద్యారంగ సమస్యలను విస్మరించినట్టుగానే, రేవంత్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా విద్యారంగాన్ని గాలికి వదిలేసిందని, కనీసం విద్యాశాఖ కి మంత్రిని కూడా కేటాయించకుండా విద్యపై తమ చిత్తశుద్ధి ఏంటో నిరూపించుకుంటున్నారని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎన్నో గురుకుల, ప్రభుత్వ పాఠశాలలు అద్దె భవనాల్లో కొనసాగు తున్నాయని, మరోవైపు ఫుడ్ పాయిజనింగ్ అయ్యి ఎంతో మంది పిల్లలు మరణిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో కనీసం టాయిలెట్ సదుపాయాలు లేక విద్యార్థినిలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని,




8000 కోట్ల రూపాయల స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్లు విడుదల కాక పోవడంతో ఎంతో మంది విద్యార్థులు ఫీజులు కట్టుకోలేక చదువుని మధ్యలోనే ఆపివేయాల్సి వస్తుందని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఇన్చార్జి ఎంఈఓ, డిఈఓ నే ఉన్నారని ఉపాధ్యాయ అధ్యాపక పోస్టులు ఖాళీలు ఉన్న భర్తీ చేయడం లేదని పేర్కొన్నారు. మంత్రులు హెలికాప్టర్లో తిరగడానికి వేల కోట్లు ఖర్చు చేస్తూనే, మరోవైపు 200 కోట్లు ఖర్చుపెట్టి అందాల పోటీలో నిర్వహించిన ప్రభుత్వం రేపటి భవిష్యత్తు అయిన విద్యార్థుల జీవితాల కోసం ఏ మాత్రం దృష్టి పెట్టడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని విద్యారంగంపై దృష్టి కేంద్రీకరించాలని, గురుకులాలన్నింటికీ సొంతభవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి శిథిలావస్థకు చేరిన బిల్డింగ్లను కూల్చి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్, పి డి ఎస్ యు పోలే వెంకటేష్, ఐ లోకేష్, తుళ్లూరి ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, భరత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు గాదే సూర్య తేజ్, మహేష్, మధుకర్, వంశీ, సోయల్, మురళి, ప్రభాకర్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

**నల్లగొండ,జూలై 23(వార్త వేదిక సూర్య):**
గత సంవత్సర కాలం నుండి తెలంగాణ రాష్ట్రం లోని రాచకొండ, వరంగల్, సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలలో మరియు నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో రాత్రి పూట తాళము వేసి వున్న ఇండ్లనే టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న నాలుగుగురు సభ్యులు గల అంతర్ జిల్లా దొంగల ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్టు చేసారని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, నల్లగొండ II టౌన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ వై.సైదులు కు వచ్చిన సమాచారము మేరకు నేరస్థులు నల్లగొండ ఆర్‌టిసి బస్ స్టాండ్ ఎదురుగా వున్న సవేరా లాడ్జ్ లో రూము తీసుకుని అనుమానాస్పదంగా ఉండటముతో నల్గొండ-II టౌన్ పోలీసులు నేరస్తులను పట్టు బడి చేసి వారిని అరెస్టు చేసి (20) తులాల బంగారు ఆభరణాలు, ఒక కేజీ 800 గ్రాముల వెండి ఆభరణాలు,ఒక వెండి చెంబు, పల్లెము,ఒక మోటార్ సైకిల్,రెండు లాప్ టాప్ లు, మౌస్, స్పీకర్, నేరస్తుల యొక్క నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనము చేసుకొని,కేసు నమోదు చేశారని తెలిపారు. బాలెం రాజేష్ ,దస్తర్ బండి షఫీ లు గతములో ఎల్‌బి నగర్, సరూర్ నగర్, కూకట్ పల్లి, బంజారా హిల్స్ పోలీసు స్టేషన్ పరిధోలో మోటార్ సైకిల్ ధోంగతనాల కేసులలో చర్లపల్లి జైలుకు వెళ్ళి వవచ్చారని. ఉబ్బని యోగేశ్వర్ అలియాస్ యోగి తుర్క యంజాల్ లో నివాసముంటూ కారు డ్రైవింగ్ చేసుకుని జీవిస్తుండగా, ఇతనికి కార్ డ్రైవింగ్ చేసే క్రమంలో బాలెం రాజేష్ మరియు దస్తర్ బండ్ షఫీ లు పరిచయము అయ్యారని, వీరంతా త్రాగుడుకు, విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి సులువుగా డబ్బులు సంపాధించాలనే, ఉద్దేశంతో రాత్రి సమయంలో దొంగతనలు చేయాలని, నిర్ణయించుకొని, ఉబ్బని యోగేశ్వర్ అలియాస్ యోగి,తన స్నేహితుడైన వల్లూరి యువరాజ్ చంద్ర, సాయి కుమార్, శ్రీకాంత్ లకి ఈ విషయం చెప్పగా గతములో జైలుకు వెళ్ళి వచ్చిన మనోజ్ లు అంతా కలసి




దొంగతనాలు చేసినట్లైతే సులువుగా డబ్బులు సంపాదించవచ్చని, వీరంధరు కలిసి ఒక్కొక్క సారి ఒక టీం గా వెళ్ళి మొదటిగా ఒక ప్రదేశంలో బైక్ దొంగతనం చేసి, అక్కడి నుంచి కొంత దూరంలో రాత్రి సమయంలో తాళం వేసిన ఇండ్లలో దొంగతనం చేసి, ఆ తరువాత దొంగతనం చేసిన బైక్ ను దగ్గరలోనే విడిచి పెట్టి, దొంగతనం చేసిన సొమ్ముతో హైద్రాబాద్ కు వెళ్ళేవారు. వీరు తెలంగాణ రాష్ట్రం లో రాచకొండ కమీషనరేట్ పరిధిలో (03) హయాత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్టు, మోత్కూరు పోలీసు స్టేషన్ ల పరిధిలో, సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని (01) షాద్ నగర్




పోలీసు స్టేషన్ పరిధిలో వరంగల్ కమీషనరేట్ పరిధిలో (04) ధర్మసాగర్, ఖాజీపేట మరియు మహబూబ్ నగర్ (01) జిల్లాలోని రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో మరియు నల్లగొండ జిల్లాలోని (14) నల్లగొండ టూ టౌన్-5, నల్లగొండ I టౌన్ -2, నల్లగొండ రూరల్-2, చిట్యాల-1, నార్కెట్ పల్లి-2, చండూరు-1, మునుగోడు-1 మొత్తము కలిపి (23) దొంగతనాలకు పాల్పడ్డారని వెల్లడించారు. ఈ కేసును నల్గొండ-డి.ఎస్.పి కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో, నల్గొండ- II టౌన్ సర్కిల్ సిఐ ఎస్.రాఘవ రావు ఆద్వర్యంలో , పట్టిబడి చేసిన నల్గొండ-II టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై వై.సైదులు ని, నల్లగొండ రూరల్ ఎస్సై సైదా బాబు ని మరియు హెడ్ కానిస్టేబుల్ పాయిలి రాజు , కానిస్టేబుల్ లు లావూరి బాలకోటి , శంకర్, జానకిరామ్ యం.ఏ ఫరూక్ లను జిల్లా యస్పీ అబినంధించి రివార్డ్ లు అందజేసారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# జీఎంపీఎస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక...

## అధ్యక్ష కార్యదర్శులుగా మద్దెపురం రాజు, దయ్యాల నరసింహ...



**భువనగిరి,జూలై 23 (వార్తా వేదిక సూర్య):** జులై 22న రాగిరి లోని లింగ బసవ గార్డెన్లో జరిగిన జీఎంపీఎస్ జిల్లా మూడవ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా బండారు నరసింహ, జిల్లా అధ్యక్షులుగా మద్దెపురం రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శిగా దయ్యాల నరసింహ తోపాటుగా మరొక 21 మంది నీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

జిల్లా ఉపాధ్యక్షులుగా బుడమ శ్రీశైలం, మద్దిపురం బాల్ నరసింహ, సహాయ కార్యదర్శులుగా కొండే శ్రీశైలం, నారీ వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులుగా పాక జహంగీర్, ర్యాకల శ్రీనివాస్, మన్నెబోయిన రాజలింగం, కడెం బీరప్ప,

క్యాసాని నవీన్, కర్రె మల్లేష్, నారి మల్లేష్, బుగ్గ లక్ష్మయ్య, నర్రముల గణేష్, కళ్లెం సోమయ్య, గున్నబోయిన ఐలయ్య, జనిగల యాదయ్య, గాజుల అంజయ్య, కడారి కృష్ణ. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన జిల్లా కమిటీ సమావేశం బుధవారం లింగ బసవ గార్డెన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ గొర్రెల కాపలా గుర్తింపు కార్డులు ఇవ్వాలని , 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని, కుక్కల దాడిగా చనిపోయిన గొర్రెలకు నష్టపరిగా ఇవ్వాలని కోరారు. గొర్రెలకు ఉచిత బీమా సౌకర్యం, గొర్రెల కాపరులకు ప్రమాద బీమా సౌకర్యం అమలు చేసి, 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. విత్తన పోటీలు ఉచితంగా పంపిణీ చేయాలని, నగదు బదిలీ వెంటనే ప్రారంభించాలని, నేషనల్ లైవ్ స్టాక్స్ పథకంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు సొసైటీ జమనతుగా రుణాలు ఇవ్వాలని కోరారు. మూడు నెలలకు ఒకసారి నటల నివారణ మందులు పంపిణీ చేయాలని, ఎన్సీడీసీ బకాయి రుణాలు మాఫీ చేయాలని, చెల్లించిన వారికి రుణమాఫీ తిరిగి ఇవ్వాలని కోరారు. అటవీ భూములో గొర్రెల మేతకు అనుమతించాలని, గ్రామ సొసైటీల పేద కాలంలో ఎన్నికలు నిర్వహించి జిల్లా యూనియన్ ఏర్పాటు చేసి, నూతన భవనం కోసం స్థలం కేటాయించాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో గొర్రెల షెడ్లు నిర్మించి, గ్రామాల్లో జీవాలకు నోటితోట్లు నిర్మించాలన్నారు. సొసైటీలకు సొంత భవనాలు నిర్మిస్తూ, 1016, 559 జీవోలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటుచేసి విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. పశు సంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, మూగ జీవాలకు సకాలంలో వైద్యం అందించాలని, పై సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని కోరుతూ జిల్లా మహాసభలలో సమస్యల పరిష్కారం కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.

# గ్రామాలకు బీటి రోడ్లు వేయాలని ఆర్డిఓ కార్యాలయం ముందు బిజెపి ధర్నా

**చౌటుప్పల్, జూలై 23 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ డివిజన్ లోని సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గొల్లగూడెం, నాగంవారిగూడెం గ్రామాలకు తక్షణమే బీటీ రోడ్లను, అల్లందేవి చెరువు గ్రామంలో నూతన రేషన్ షాపును ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం ఆ మండల బిజెపి అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత ఐదు ఆరు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వాలకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని, వర్షాకాలం వచ్చిందంటే ఆ గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా బురదమయమై వరదలు వచ్చినప్పుడు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, ఆ సమస్యను తీర్చడం కోసం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెంటనే స్పందించి ఆ రెండు గ్రామాలకు బీటీ రోడ్లను వేయాలని, అదేవిధంగా అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ షాపు లేక ఆ గ్రామ పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉచిత రేషన్ సరుకులు తెచ్చుకోవడానికి కిరాయి డబ్బులు పెట్టుకొని పక్క గ్రామపంచాయతీలు సర్వేల్, కోతులాపురం గ్రామాలకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే క్రమంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వృద్ధులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడం కోసం యుద్ధ ప్రాతిపదికన అల్లందేవిచెర్వు గ్రామంలో రేషన్ షాపును, నాగంవారిగూడెం, గొల్లగూడెం గ్రామాలకు బీటీ రోడ్లను ఏర్పాటు చేయాలని రాజు గౌడ్ డిమాండ్ చేశారు. అనంతరం డి ఈ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, గొల్లగూడెం భూత అధ్యక్షులు గోధుమగడ్డ జంగారెడ్డి, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ముక్కర్ల లింగస్వామి, సుర్వి వెంకటేష్ గౌడ్, నరేష్ గౌడ్, శేఖర్ గౌడ్, మహేష్, ఎలిమినేటి రాజేందర్ రెడ్డి, సామ రఘుమారెడ్డి, వంటల రవి, లింగస్వామి, గుండు లింగస్వామి, అల్లందేవి చెరువు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# మృతుల కుటుంబాలను పరామర్శించిన పైల్ల శేఖర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జూలై 23 (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని ఇంద్రియాల, గౌస్ కొండ , జి బ్లక్ పల్లి , పోచంపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన మృతుల కుటుంబాలను భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలైన ఉండాటి మల్లేష్, పవనపు బాలయ్య, గంగాపురం అండాలు, మాకోలు లక్ష్మమ్మ , భూదాన్ పోచంపల్లిలోని వంగూరి పుల్లమ్మ మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి , మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, మాజీ కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి , గుండు మధు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గునిగంటి గంటి మల్లేష్ గౌడ్, నాయకులు బండి కృష్ణ, నోముల మాధవరెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి, ఆర్ల లింగస్వామి , చింతకింది కిరణ్, గరిసె జంగయ్య , పగిడిమర్రి రాజు, చేరాల చిన్న నరసింహ , వంగూరి



పెంటయ్య , నోముల ఉపేందర్ రెడ్డి , కర్ణాటి అంజమ్మ , వంగూరి వరమ్మ , గుండు రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై జూలై 26న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- కల్లూరి మల్లేశం సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి**

**మోత్కూరు, జూలై 23 (వార్తా వేదిక సూర్య):**
కార్మికుల కష్టాన్ని దోచుకునే పాలకవర్గాలకు వ్యతిరేకంగా సంఘటితంగా ఉద్యమించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. బుధవారం నాడు మోత్కూరు మున్సిపల్ పరిధిలో ఉన్న వివిధ కార్మిక సంఘాలకు పాటు మున్సిపల్ కార్మికులు సిఐటియులో చేరారు.

ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని , ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనేక సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు వెట్టిచాకిరి చేస్తున్న ప్రభుత్వాల చిన్న



చూపుకు గురవుతున్నారని అన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000 వేతనం చెల్లించాలని, కార్మికులకు అనేక ప్రాంతాలలో ఈఎస్ఐ ,పిఎఫ్ సౌకర్యం అమలు జరగడం లేదని ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపాలిటీలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం ఐక్యమత్యంగా ఉద్యమించాలని కోరారు.

తమ సిఐటియు సంఘంలో చేరిన కార్మికులకు సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా సిఐటియు అండగా నిలుస్తుందని ప్రభుత్వాల అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు చేసే కార్మిక ఉద్యమాలలో పోరాటస్ఫూర్తితో భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం మునిసిపల్ పట్టణ కమిటిని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా డి.లింగమ్మ, ఉపాధ్యక్షులుగా కె.లక్ష్మి, యన్. అండాలు, యం భిక్షం, ప్రధాన కార్యదర్శిగా ఎం ఎల్లయ్య, అర వింద్, వెంకన్న, యాదగిరి, కోశాధికారి కె.స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సామ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎస్. కె. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో కాలుష్య సిమెంట్ పరిశ్రమ నిర్మిస్తే మరో పోరాటం తప్పదు

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**రామన్నపేట, జూలై 23 (వార్తా వేదిక సూర్య):**
రామన్నపేటలో ఆదాని అంబుజా సిమెంటు పరిశ్రమ నెలకొల్పితే మరో ప్రతిఘటనా పోరాటం తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి సూర్యాపేట వెళుతున్న క్రమంలో స్థానిక రామన్నపేట సుభాస్ సెంటర్లో సిపిఎం మండల నాయకులను కలిసి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశీయ బడా పెట్టుబడిదారునైనా ఆదాని సిమెంట్ పరిశ్రమ నెలకొల్పి పచ్చని పల్లెల్లో కాలుష్య భూతాన్ని పెంచి పోషించాలని చూస్తే కమ్యూనిస్టులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.




ప్రజా అభిప్రాయ సేకరణలో మండల వ్యాప్తంగా ప్రజలు ముక్తకంఠంగా వ్యతిరేకించినా మళ్లీ దొడ్డి దారిన వచ్చేందుకు ప్రయత్నాలు జరుగు తున్నాయని. పోరాటాల పురిటి గడ్డ అయిన రామన్నపేట ప్రజలు మరోసారి తిరగబడి ప్రతిఘటిస్తారని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన రిపోర్టుని బహిర్గతం చేయాలని, వెంటనే సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని అన్నారు. పరిశ్రమ ఏర్పాటు చేయవద్దని, రాష్ట్ర ముఖ్యమంత్రిని త్వరలోనే కలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాటు శివకుమార్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శానకొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, ఆముద ఆంజనేయులు, భావనలపల్లి సత్యం,కునూరు గణేష్, రాసాల రమేష్, పొట్లచెరువు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులకు షరతులు లేకుండా లక్ష రూపాయల రుణమాఫీ చేయాలి

**మోత్కూరు, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** నేతన్న భరోసా చేనేత రుణమాఫీకి ఏలాంటి షరతులు లేకుండా లక్ష రూపాయల రుణమాఫీ, జియో ట్యాగ్ కల్గిన ప్రతి చేనేత కార్మికుడికి రుణమాఫీ పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు కూరపాటి రాములు అన్నారు. బుధవారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చేనేత కార్మికుడు సబ్సిడీ త్రిఫ్ట్ ఫండ్ , చేనేత కార్మికులందరికీ ఇలాంటి విషయాలు లేకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలకు 14 సంవత్సరాల నుంచి ఎన్నికలు నిర్వహించడం లేదని తద్వారా నేత కార్మికులకు ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న చేనేత మిత్ర పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో. పట్టణ ఉపాధ్యక్షులు ఎలగందుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పసునూరి యాదయ్య, సహకరేసి జోగు రామచంద్రయ్య, కోశాధికారి నోముల రమేష్ నేత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బిఎంఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, జూలై 23 (వార్తా వేదిక సూర్య):**
దేశం కోసం పనిచేస్తాం, తగిన వేతనం సాధిస్తామనే నినాదం భారతీయ మజ్దూర్ సంఘ్ సొంతమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ చౌటుప్పల్ ఖండ ప్రతినిధి చినుకని యువరాజు అన్నారు. మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం వంశీ రబ్బర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, భారతీయ మజ్దూర్ సంఘ్ కమిటీ ఆధ్వర్యంలో 70వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను బుధవారం పరిశ్రమ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పర్నె రాజీ రెడ్డి బిఎంఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్మికులందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ శాఖ ప్రధాన కార్యదర్శి బోలమోని రాజు, కార్యఅధ్యక్షులు కొండ ఐలయ్య, కార్యదర్శి ఎస్.మధు, కోశాధికారి పర్నే రాజి రెడ్డి, కురిమి వెంకటేష్, నర్ర సత్యేందర్, బొబ్బల లింగారెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన యాదయ్య గౌడ్

**చౌటుప్పల్, జూలై 23 (వార్తా వేదిక సూర్య):**
హైదరాబాద్ నందినగర్ ఇంట్లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను బుధవారం తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ కలిసి పూల బోకేను అందజేసి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యాదయ్య గౌడ్ మాట్లాడుతూ త్వరలో కేటీఆర్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నియమితులు కావాలని యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని వేడుకుంటున్నట్లుగా తెలిపారు.



# స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించిన లైన్స్ క్లబ్ ప్రతినిధులు

**చౌటుప్పల్, జూలై 23 (వార్తా వేదిక సూర్య):**
లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో మల్టిపుల్ జెఎల్ టి కోఆర్డినేటర్ గా అమెరికాలో ప్రమాణస్వీకారం చేసి వచ్చిన లయన్ పీఎంజేఫ్ రేపాల మదన్ మోహన్ కు బుధవారం లైన్స్ క్లబ్ చౌటుప్పల్ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో తిరందాసు జగన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్




ప్రతినిధులు మొక్కలు నాటి నీరు పోశారు. డిక్షనరీ దాత కాంశెట్టి భాస్కర్, అధ్యక్షుడు తిరందాసు జగన్ కుమారుడు తిరందాస్ ఆశ్రిత రామ్ జన్మదినం సందర్భంగా స్థానిక అమ్మ నాన్న ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలలో మాజీ గవర్నర్ లయన్ పీఎంజేఫ్ తీగల మోహన్ రావు, ఆర్ సి పీఎంజేఫ్ చెరుపల్లి నరసింహులు, జెడ్ సి శ్రీనివాస్ చారి, చార్టెడ్ ప్రెసిడెంట్ దాచేపల్లి ప్రకాష్, అధ్యక్షుడు తిరందాసు జగన్, సెక్రటరీ భాషా, ట్రెజరర్ మంగయ్య, లైన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ డిస్టిక్ మెంబర్స్ మొగుదాల రమేష్ గౌడ్, ఫాస్ట్ పిఎస్టి లు ఆంజనేయులు, ప్రశాంత్, రైన్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సభ్యులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్ మండల నూతన ఎస్సైని సన్మానించిన 9 ఎంఎస్ న్యూస్ సిఎండి శంకర్ యాదవ్

**గట్టుప్పల్, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజక వర్గంలోని గట్టుప్పల్ మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ అధికారిగా నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం. సంజీవరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# చెన్నూరు పట్టణంలో వీధి కుక్కల పట్టివేత

**చెన్నూర్, జూలై 23(వార్త వేదిక సూర్య):** చెన్నూరు మున్సిపల్ పరిధిలోని విధి కుక్కలకు బుధవారం రోజున పట్టుకున్నారు. గత కొద్ది రోజులుగా మున్సిపాలిటీలో కుక్కల బెడద ఎక్కువవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడాన్ని గమనించిన చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ కుక్కలు పట్టేవారి ద్వారా కుక్కలను పట్టించారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు కుక్కల బెడద లేకుండా చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామని, ఈ ప్రక్రియ నిరంతరం సాగుతుందని, మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి సమస్య తలెత్తినా ప్రజలు సహకరిస్తూ తమకు సమాచారం అందిస్తే సత్వరమే సమస్యల పరిస్కారానికి చర్యలు చేపడతామని మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ సూచించారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## బస్టాండ్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**చెన్నూర్, జూలై 23(వార్త వేదిక సూర్య):** చెన్నూరు బస్టాండులో ప్రయాణికులకు అధికారులు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ అన్నారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా పరిశుభ్రత చర్యలు చేపట్టాలని కోరుతూ ఆయన బుధవారం మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాడి రాజేందర్ మాట్లాడుతూ.. బస్టాండులో మౌలిక సదుపాయాలు మెరుగుపడితే ప్రయాణికులకు ఇబ్బందులు ఉండవని, ముఖ్యంగా వర్షాకాలంలో మురుగు నీరు నిల్వలు తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్ల శుభ్రత వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకుంటే ప్రజలకు మేలు జరుగుతుందని రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోదారి రమేష్, కాంగ్రెస్ మండల యువజన ఉపాధ్యక్షుడు ప్రేమ్ చంద్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత వర్గాల ప్రజలకు అండగా ఉంటా

**దళిత కళాకారులకు అండగా ఉంటా**

**గుమ్మడవెల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

**బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్**

**దేవరకొండ, జూలై 23(వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలం లోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన డప్పుకళాకారులను అన్నివిధాలుగా అండగా ఉంటానని కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం గుమ్మడిపల్లి



గ్రామంలోని దళిత సోదర కళాకారులకు 16 డప్పులను తన సొంత డబ్బులతో అందజేశారు.ప్రతి ఒక్కరికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతులు, పరమేష్,రాము, రమేష్, కిరణ్,గోవర్ధన్, ఆనంద్, లాలయ్య, అంజయ్య, లింగం, బుచ్చయ్య, పెద్దయ్య, యాదయ్య, ముత్యాలు, ఈద్దయ్య, ప్రభాకర్, స్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెన్నూర్‌లో గడి మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మంత్రి వివేక్


**చెన్నూర్, జూలై 23(వార్త వేదిక సూర్య):** మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణ కేంద్రంలోని గడి మైసమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా, సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, ఉండాలని ఆకాంక్షించారు.



ప్రజల ఆశీర్వాదం మరియు దేవీ అనుగ్రహంతో రాష్ట్ర అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించి ఘనంగాఅభినందించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు, గడి మైసమ్మ ఆలయ నిర్వాహకులు, మరియు స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బొడ్డుపల్లి సిరి లాస్య బృందానికి ఆర్కిటెక్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి రూ 50,000/- నగదు ప్రధానం.

**మోత్కూరు, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** హైద్రాబాద్‌లో టి.ఎస్. హబ్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆర్కిటెక్ పోటీల్లో జె.బి.ఆర్. ఆర్కిటిక్ కళాశాలలో చదువుతున్న మోత్కూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి కుమార్తె బొడ్డుపల్లి సిరి లాస్య బృందం ప్రథమ స్థానం సాధించారు. పోటీల్లో విజయం సాధించిన సిరి లాస్య బృందానికి పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మబి చేతుల మీదుగా రూ " 50,000- క్యాష్ చెక్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా నాగ ఫణి శర్మ సిరిలాస్య బృందం అద్భుత ప్రతిభను అభినందించారు. క్రీడలో విజయం సాధించిన సిరి బృందానికి స్థానికులు కోమటి మత్స్య గిరి, బయ్యని రాజు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మహ్మద్ రఫీ హర్షం వ్యక్తం చేశారు.






## ఫుడ్ పాయిజన్ బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జూలై 23(వార్త వేదిక సూర్య):** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఆర్.టీ.సీ.కాలనీ నందు గత రెండు రోజుల క్రితం బోనాల పండుగకు తెచ్చుకున్న మాంసం తిని ఫుడ్ పాయిజన్ అయి ఆస్పత్రి పాలైన ఒక కుటుంబసభ్యులను బుధవారం స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వారు చికిత్స పొందుతున్న హాస్పిటల్ వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ సంద ర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పది మందిలో ఒకరు అయిన శ్రీనివాస్ మృతి చెందడం చాలా బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. బోనాల పండుగ సమయంలో తెచ్చుకున్న మాంసం చికెన్, బోటిని ఫ్రిడ్జిలో పెట్టి మరుసటి రోజు మాంసం తిన్న తర్వాత వాంతులు, విరోచనాలతో హాస్పిటల్ లో చేరిక కావడం జరిగింది అని దానిలో భాగంగా ప్రస్తుతం ఏడు మంది ఆరోగ్యం నిలకడగా ఉండి ప్రస్తుతానికి కొలుకుంటున్నారు అని, మరో ఇద్దరి పరిస్థితి రెండు, మూడు రోజుల్లో మెరుగుపడుతుంది అని తెలిపారు. అందరూ త్వరగా కోలుకోవాలని కోరారు ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. అలాగే డీ.ఎం. హెచ్.ఓ.తో ఫోన్లో మాట్లాడి బాధితులకు తగు న్యాయం చేయాలని కోరారు.

## ఆన్లైన్ సెంటర్‌పై ఆకస్మిక దాడి నిర్వాహకుడిపై కేసు నమోదు

**కోరుట్ల, జూలై 23(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పట్టణానికి చెందిన రుద్ర వేణుగోపాల్ సన్నాఫ్ వెంకటేష్, ఆదర్శనగర్‌కు చెందిన వేణుగోపాల్ పోచమ్మ వాడ లో మంత్ర ఆన్లైన్ సెంటర్ నిర్వహిస్తూ గత రెండు సంవత్సరాల నుండి ఫోటోషాప్ ద్వారా దొంగ సర్టిఫికెట్లు ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ మెమోలు, నకిలీ డెత్ సర్టిఫికెట్లు తయారు చేస్తూ అవసరం ఉన్నవారికి వాటిని అమ్ముతూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం కోరుట్ల పోలీసులు, సిసిఎస్ జగిత్యాలపోలీస్ , జాయింట్ గా, నిందితుడి షాప్, మంత్ర ఆన్లైన్ సెంటర్ పైనా ఆకస్మిక దాడి చేసి, నిందితుడు వేణుగోపాల్ నీ పట్టుకొని అతని వద్ద నుండి 106 నకిలీ సర్టిఫికెట్లు ( ఎస్ఎస్సి , ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్ అండ్ ఎక్స్పీరియన్స్, బర్త్, డెత్ సర్టిఫికెట్స్)ఒక కంప్యూటర్ ఒక ప్రింటర్ పేపర్ కటింగ్ మిషన్ లామినేషన్ మిషన్ ఒక మానిటర్ స్వాధీన




పరుచుకుని , అతని మీద కేసు నమోదుచేసి,నిందితున్ని రిమాండ్‌కి తరలించారు. ఈ రైడ్‌లో పాల్గొన్న సీఐ కోరుట్ల, ఎస్సై కోరుట్ల, సీఐ సీసీస్ ఎం. శ్రీనివాస్ , కె. రాజు ఎస్సై సిసిఎస్, పి సి ఎస్ అఫ్రోజ్, సాజీద్, వినోద్, సురేష్, కమలాకర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.



## స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు

**బ్రైట్ వండర్ ట్యుటోరియల్స్‌లో చంద్రశేఖర్ ఆజాద్, లోకమాన్య తిలక్ జయంతి వేడుకలు**

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 23(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి: రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని భావన రుషి కాలనీలో ఉన్న శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో, బ్రైట్ వండర్ ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో బుధవారం భారత స్వాతంత్ర సమరయోధులైన చంద్రశేఖర్ ఆజాద్ మరియు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా, ట్యుటోరి యల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆజాద్, లోకమాన్య బాలగంగాధర్ తిలక్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.


ఈ కార్యక్రమంలో ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సంగ్రామంలో ఎందరో మహాను భావులు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించారు. అలాంటి గొప్ప వ్యక్తులలో చంద్రశేఖర్ ఆజాద్, లోకమాన్య తిలక్ ముఖ్యులు. వారి త్యాగాలను, ఆశయాలను మనమందరం గుర్తుంచు కోవాలి, భావితరాలకు తెలియజేయాలి. వారి స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యా యులు మేకం దివ్య, అంకం భార్గవి, ఇంజమూరి అశ్విత విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా..

- **ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చామాల మహేందర్ రెడ్డి,గుర్రాల నాగరాజులను సన్మానించిన ప్రభుత్వ విప్ ఐలయ్య**
- **ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర వెలకట్టలేనిది**

**మోటకొండూరు, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** మీడియా ఎప్పుడు ప్రజలవైపే ఉండాలని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు . యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల నూతన ప్రెస్ క్లబ్ ఇటీవలి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డి నీ,ప్రధాన కార్యదర్శిని గుర్రాల నాగరాజు నీ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాలువాతో సన్మానించి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర గొప్పదని అన్నారు. మీడియా ప్రజలవైపే ఉండాలన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం కోసం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మండలంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తానని,ప్రెస్ క్లబ్ కి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శులు పుల్లె నరేష్, కోలా పరుశురాం ,ఆర్డిఓ కృష్ణారెడ్డి తహసిల్దార్ నాగదివ్య, ఎంపీ ఓ చంద్రశేఖర్,హౌసింగ్ ఏఈ రవిచంద్ర,ఎ ఓ రమాదేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్,మాజీ



జెడ్పిటిసి కొంతం మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాధరాజు, కంకల యెలెందర్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, యూత్ ఉప అధ్యక్షుడు జూకంటి మధు, ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేశ్, నేనేముంతల సంతోష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మోత్కూరు, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మోత్కూరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్య నారాయణ, టీపీసీసీ రాష్ట్ర నాయకులు పర్రేపాటి యుగంధర్ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కారు పోతులవెంకన్న గౌడ్ కార్యదర్శి మండల అధ్యక్షులు ఎరసానపల్లి సందీప్, మాజీ అధ్యక్షులు మెంట నగేష్, నాయకులు బీసు శ్రీకాంత్ , మెంట సురేష్,, అవిశెట్టి కిరణ్, కోమటి జనార్ధన్, పోలినేని స్వామి నాయుడు, బద్దం నాగార్జున రెడ్డి జంగ నాగయ్య, మాజీ ఎంపీటీసీలు ముద్దం జయశ్రీ, కురుమిళ్ళ ప్రమీల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, కార్యదర్శి చింత సోమ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో నిందితుడికి ఐదేళ్లు జైలు శిక్ష, జరిమానా

**మోత్కూరు, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని పొడిచేడు గ్రామంలో చోటుచేసుకున్న దాడి కేసులో నిందితుడు కాసర్ల జానయ్యకు రామన్నపేట కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.10,000 జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మోత్కూరు పోలీస్ స్టేషన్‌లో 2020లో పొడిచేడు గ్రామానికి చెందిన కాసర్ల జానయ్య గొడ్డలితో దాడి చేసి, తనపై హత్యాయత్నం చేశాడని కాసర్ల అంజయ్య ఫిర్యాదు చేశాడు. ఇద్దరి పొలాల మధ్య గెట్టు వివాదం కారణంగా ఈ ఘర్షణ చోటు చేసుకుంది. గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు సమస్య పరిష్కారం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, విభేదాలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఓ రోజు కాసర్ల జానయ్య కాపుకాసి కాసర్ల అంజయ్యపై గొడ్డలితో దాడి చేసి గాయ పర్చాడు. ఈ కేసును అప్పటి ఎస్సై హరిప్రసాద్ దర్యాప్తు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ చేశారు.కోర్టులో సాక్ష్యాలు, వాంగ్మూలాలు సమర్పించగా, న్యాయవాదుల వాదనలు విన్న రామన్నపేట కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ నిందితుడు కాసర్ల జానయ్యకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చిందని, నేరస్తుడు కాసర్ల జానయ్య ను నలగొండ జిల్లా జైలుకు తరలించినట్లు, మోత్కూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సి. వెంకటేశ్వర్లు బుధవారం విలేకరులకు తెలిపారు.

## విద్యా బంద్ విజయవంతం

**- ఎస్ఎఫ్ఐ నేతృత్వంలో రాజేంద్రనగర్‌లో విద్యాసంస్థలు బంద్**

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 23(వార్త వేదిక సూర్య):** ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు రాజేంద్రనగర్ మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు. బంద్ కార్యక్రమానికి మండల ఎస్ఎఫ్ఐ కోశాధికారి సంజయ్ అధ్యక్షత వహించగా, మండల అధ్యక్షుడు జాజాల తనిష్క్ యాదవ్, కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ




రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బంద్ నిర్వహిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల, ఖాళీ టీచర్ పోస్టులు, ఎంఈఓ, డీఈఓ పోస్టుల భర్తీ, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీకి చెక్ పెట్టాలి" అని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందిం చకపోతే ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడించే కార్యక్రమానికి దిగుతామని హెచ్చరించారు. బంద్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సామంత్, సోను, బన్నీ, రేవంత్, వంశీ, దీక్షిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బీసీ వ్యతిరేక విధానాలను బీసీలు ఉద్యమాలకు సిద్ధం కావాలి : బి.ఆర్.ఎస్.ఎస్

**మోత్కూరు, జూలై 23 (వార్తా వేదిక సూర్య):** బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చలేమని భాజపా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వ్యాఖ్యానించడం దురదృష్ట కరమని, రామచంద్రరావు తన వాఖ్యాలు వెనక్కి తీసుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయ కులు కలిమెల నర్సయ్య కోరారు. బుధవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 రిజర్వేషన్లపై చేసిన రామచంద్రరావు వాఖ్యా లు



గత కొన్ని నెలలుగా బీజేపీ ఆడుతున్న బిజెపి నాటకానికి తెర తొలిగిందని అన్నారు. బిజెపి చేసిన కుట్రలకు బీసీలంతా ఒక్కటై ఆ పార్టీ అనుసరిస్తున్న విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రానున్న స్థానిక, మున్సిపల్, జి.హెచ్. ఎమ్.సి. ఏ ఎన్నికలు వచ్చినా బిజెపి పార్టీకి బీసీలు కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి, నాయకులు చీమల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**